క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

హన్మకొండ : హనుమకొండలోని పలు ప్రాంతాల్లో నేడు (బుధవారం)విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. రెవెన్యూ కాలనీ, ప్రగతినగర్, నాగేంద్రనగర్, ప్రకాష్‌రెడ్డి పేట, దర్గా, ఫాతిమానగర్, బ్యాంకు కాలనీ, ప్రశాంత్‌నగర్, టీచర్స్ కాలనీ, జులైవాడ, చైతన్యపురి కాలనీ, రామకృష్ణ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నియామకం



హన్మకొండ : భారత జాగృతి విద్యార్థి విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పబ్బోజు శ్రీకాంత్ చారిని నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్, జిల్లా అధ్యక్షుడు మూల రాము గౌడ్ తెలిపారు. మంగళవారం హనుమకొండ ఎన్జీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పబ్బోజు శ్రీకాంత్ చారికి విజయ్‌భాస్కర్ నియామక పత్రం అందించారు. అదే విధంగా భారత జాగృతి కాజీపేట కన్వీనర్‌గా నల్లా ఓంకార్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యువకులు జాగృతిలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఘనంగా వీర్ బాల్ దివస్



కాశిబుగ్గ : సిక్కుల పదో గురువు గురుగోవింద్ సింగ్ కుమారులు బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగల్ ధైర్య సాహసాలు, త్యాగాలను స్మరించుకుంటూ బీజేపీ నాయకులు కాశిబుగ్గ జంక్షన్‌లో వీర్ బాల్ దివస్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ జంక్షన్ నుంచి ర్యాలీగా 26వ డివిజన్ గురుద్వారా వరకు వెళ్లి అక్కడ బాల వీరులకు నివాళులర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, సముద్రాల పరమేశ్వర్, హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, శ్రీనివాస్ గుప్తా, గోవింద్ సింగ్, రఘునాథరెడ్డి, మురళీకృష్ణ, గడల కుమార్, సుమస్ ఖత్రి, సిద్దోజు శ్రీనివాస్, బండి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



విద్యారణ్యపురి : ప్రభుత్వం మానసిక దివ్యాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని విద్యాఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ అన్నారు. మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో దాత కుందావజ్జల కృష్ణమూర్తి సహకారంతో బహువైకల్యంతో బాధపడుతున్న పలువురు చిన్నారులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా దాత కృష్ణమూర్తికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

చెస్ క్రీడాకారిణికి సన్మానం



కరీమాబాద్ : గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన బోగోజు దేవిక సౌత్ జోన్ చెస్ పోటీలకు ఎంపిక కాగా మంగళవారం కార్పొరేటర్ గుండు చందన ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చందన మాట్లాడారు. ఇంటర్ యూనివర్సిటీ సౌత్‌జోన్ స్థాయి పోటీలకు జిల్లా నుంచి ఎంపికవడం అభినందనీయమని ఆమె అన్నారు.

అయ్యప్ప దీక్షతో ఆధ్యాత్మిక చింతన



కాజీపేట : అయ్యప్ప దీక్షతో ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్ అన్నారు. మంగళవారం హరిహరపుత్ర ధర్మశాస్తా దేవాలయం ఆధ్వర్యంలో సోమిడిలోని భక్తాంజనేయ, శ్రీరాధాకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమిడి పుర వీధుల గుండా పుష్పాపుష్కలంబ సమేత అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. గురుస్వాములు బుర్ర జనార్దన్ గౌడ్, పాక శ్రీనివాస్, పిల్లల కుమారస్వామి, అరూరి సాంబయ్య, పెద్దకాసు నాగరాజు, పిల్లల సుధాకర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్యను పరిష్కరించండి

● మంత్రి కొండా సురేఖ



డ్రెయినేజీ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి సురేఖ



వరంగల్ చౌరస్తా : మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కరీమాబాద్ : డ్రెయినేజీల సమస్యను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 42వ డివిజన్ రంగశాయిపేట తెలంగాణ కాలనీని సందర్శించారు. కాలనీమ్యాప్‌ను పరిశీలించి అధికారులు, కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాలనీలో మంజూరు చేసిన బిల్డింగ్ అనుమతులను పునఃపరిశీలించి పక్షం రోజుల్లో డ్రెయినేజీ నిర్మాణ పనులకు సంబంధించి శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ రిజ్వాన్‌బాషా, కార్పొరేటర్ గుండు చందన, సిటీ ప్లానర్ వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, కాలనీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గంగిశెట్టి శ్రీనిధి, కొమ్మాలు, విజయలక్ష్మి, కరుణాకర్,సునిత, ఫసి, సారయ్య, చంద్రశేఖర్, స్వప్న, మురళీ, బషీర్‌లతోపాటు ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సంక్షేమానికి కృషి

వరంగల్ చౌరస్తా : వరంగల్ ట్రైసిటీలోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. మంగళవారం హనుమకొండలోని మంత్రి నివాసంలో ట్రైసిటీ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణాకి కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రిని విశ్వకర్మ సంఘం నాయకులు చిట్టిమళ్ల రమేష్‌బాబు, చొల్లేటి కృష్ణమాచార్యులు, మామిండ్లపల్లి సోమేశ్వరా చారి, వీణవంక సదానందం, అలుగోజు కృష్ణమూర్తి, డాక్టర్ పాడిచెట్టి విష్ణువర్ధన్,పెందోట చక్రపాణి,పెందోట సురేష్ కుమార్, నీలోజు శ్రీనివాస్, శ్రీరామోజు నాగ సోమేశ్వరా చారి, తూముగంటి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల కోసం పోరాటం చేసేది సీపీఐ'



ఖిలా వరంగల్ : జెండా ఆవిష్కరిస్తున్న రవి



మడికొండ: రాంపూర్‌లో..



వరంగల్: నిమ్మాయి చెరువులో..

వరంగల్ : పేదల సమస్యలు, కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలను చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)దే అని ఆపార్టీ వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్ అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నిమ్మాయి చెరువు కాలనీలో జెండాను ఎగురవేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు వి.వెంకన్న, అంజద్, మహిళా సమాఖ్య కార్యదర్శి స్వప్న, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మార్కండేయ, అంబాల కుమార్, ఐత ప్రసాద్, నిమ్మాయి చెరువు నాయకులు కోడెపాక ఐలయ్య, భద్రయ్య, సామ్యూల్, మనోహర్, లక్ష్మి, భార్గవి, రేణుక, సరిత తదితరులు పాల్గొన్నారు.

సమాజ స్థాపనకు పోరాటం కొనసాగిద్దాం..

ఖిలా వరంగల్ : సమ సమాజ స్థాపనకు పోరాటం కొనసాగిద్దామని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్ భాష మియా ఆధ్వర్యంలో వారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఐ ఆవిర్భావం నుంచి దేశ వ్యాప్తంగా భూ పోరాటాలు చేసి పేదలకు భూమి పంపిణీ చేసిందన్నారు. తెలంగాణలో నైజాం వెట్టిచాకిరి బానిసత్వానికి వ్యతిరేకంగా దొరల గడీల నుంచి 3వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచారని గుర్తు చేశారు. హనుమకొండ జిల్లాలో పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, యువత ఉపాధి అవకాశాలను కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన విద్య, వైద్యం అందించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, బద్రి, ల్యాదల్ల శరత్, ఎండి యాకూబ్, వెంకటాద్రి, శంకర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో..

మడికొండ : గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్‌లోని బొంతుగుట్ట వద్ద సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను జిల్లా కార్యవర్గ సభ్యుడు మునిగాల భిక్షపతి ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికి ప్రభుత్వం పట్టాలను అందజేసి ఇందిరమ్మ ఇళ్ల కింద రూ. 5లక్షలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పింఛన్ లేని వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. గ్రామశాఖ కార్యదర్శి మునిగాల స్వామి, మంద సుమన్, బి,కే.ఎం.యు కాజీపేట మండల కార్యదర్శి బొట్టు భిక్షపతి, కొయ్యడ కుమార్, లక్ష్మి, సుజాత, రాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయస్వామి జయంతి



హసన్‌పర్తి : పూజలు చేస్తున్న భక్తులు



వరద దత్తక్షేత్రంలో..



రాజరాజేశ్వరిదేవి అమ్మవారు

హన్మకొండ కల్చరల్ : దత్తాత్రేయస్వామి జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగరంలో పలు ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. వరంగల్ ములుగురోడ్‌లో గల శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో దత్తజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు రాపాక గోపికృష్ణ, ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

సాయిబాబా మందిరంలో..

హనుమకొండ ఏషియన్‌మాల్ వద్ద గల శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో దత్త జయంతి సందర్భంగా అర్చకులు సాయినాథుడికి అభిషేకం, అర్చన, ప్రత్యేకపూజలు అష్టోత్తరశతనామార్చన హారతి నిర్వహించారు. ఆలయ చైర్మన్ హరగోపాల్, ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, రమేష్, సురేష్‌కుమార్ పర్యవేక్షించారు.

శ్రీరాజరాజేశ్వరి దేవాలయంలో..

వరంగల్ ఎంజీఎం ఎదురుగా గల శ్రీరాజరాజేశ్వరి దేవి దేవాలయంలో మంగళవారం దత్తపౌర్ణమిని పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వర రావు పర్యవేక్షించారు.

హసన్‌పర్తి : చింతగట్టు క్యాంప్‌లోని షిర్డి సాయి మందిరంలో శ్రీదత్త జయంతి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్ పర్సన్ హైమవతి, పూజారులు ఆంజనేయ శర్మ, హరీష్, సభ్యులు ధనలక్ష్మీ, సతీష్, శ్రీలక్ష్మి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా దత్తాత్రేయ రథయాత్ర

కాజీపేట : కాజీపేట పట్టణంలో మంగళవారం రాత్రి షిర్డీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో పుర వీధుల్లో దత్తాత్రేయ జయంతి వేడుకలను పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులతో కలిసి సాయిబాబా, దత్తాత్రేయ చిత్రపటాలను రథంపై ఊరేగించారు. రథయాత్రలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా సీఐలు రాజు, సుజాత తమ సిబ్బందితో కలిసి పలు చర్యలు చేపట్టారు.

లక్ష శ్రీరామనామ జపయజ్ఞం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పరుశురామ్‌దళ్ సభ్యులు

హన్మకొండ / హన్మకొండ కల్చరల్ : శ్రీరామ జన్మ భూమి అయోధ్యలో తలపెట్టిన రామమందిర ప్రాణప్రతిష్ఠ విజయవంతం కావాలని, శక్తి చేకూరాలని ఆకాంక్షిస్తూ పరశురామ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ బ్రాహ్మణవాడలోని బ్రాహ్మణభవన్‌లో 'లక్ష శ్రీరామనామ జప యజ్ఞం' నిర్వహించారు. పవిత్ర యజ్ఞ మహోత్సవానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగుల జాక్ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్, సభ్యులు వెంకటరమణాచార్యులు, వర్ధన్‌చార్యులు, గంగు మణికంఠశర్మ, మేఘశ్యాం, దత్తు, చందు, శ్రీను, ఠాగూర్ పాల్గొన్నారు.

చెత్తను తొలగించారు



సాక్షి ఎఫెక్ట్

కాశిబుగ్గ : గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ లక్ష్మీగణపతి కాలనీ నంబర్-2 డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. మంగళవారం సాక్షి దినపత్రికలో 'పేరుకుపోయిన చెత్తను తొలగించరూ..' అనే కథనం ప్రచురితం కావడంతో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించారు. జవాన్ రామకృష్ణ సిబ్బందిచే డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ డ్రెయినేజీలను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలని కోరారు.

స్థానికులకే ఎంపీ టికెట్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజయరామారావు

నయీంనగర్ : బీజేపీ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న స్థానిక సీనియర్ నాయకులకే వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని వేరే స్థానం నుంచి వచ్చిన వారికి ఇవ్వకూడదని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.విజయరామారావు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చిటూరి అశోక్ కుమార్ కోరారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2014లో 2,80,000, 2015లో 1,80,000, 2019లో 80,000 బీజేపీకి ఓట్లు వచ్చాయని, స్థానికేతరులకు టికెట్ ఇవ్వడంతో ఇతర పార్టీలు గెలిచాయన్నారు. స్థానికులకే టికెట్ ఇచ్చి ఉంటే బీజేపీ అభ్యర్థి గెలిచేవాడన్నారు. సమావేశంలో జన్ను మొగిలి, దుప్పటి భద్రయ్య, మార్టిన్ లూథర్, మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్

వరంగల్ చౌరస్తా : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను బేషరతుగా అమలు చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంసీపీఐ(యూ) వరంగల్ నగర కమిటీ సమావేశం అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప్ మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని తక్షణమే అమలులోకి తీసుకురావాలని, ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో జాప్యం చేయకుండా, కుంటి సాకులతో సంక్షేమ పథకాలను అమలు చేయకుండా బేషరతుగా అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా నగర కమిటీ సభ్యులు ఐతం నాగేష్, మాలి ప్రభాకర్, ఎగ్గేని మల్లికార్జున్, రాయినేని ఐలయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ఏర్పాటు అభినందనీయం



వరంగల్ : పర్యావరణ పరిరక్షణకు దోహదపడే పక్షులు, జంతువులతో పాటు దేశంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబింబించే వస్తువులను ఎగ్జిబిషన్(ఒకే వేదిక)లో ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ ఇస్లామియా కళాశాల మైదానంలో అంతర్జాతీయ రోబోటిక్-లైవ్ ఎక్సాటిక్ బర్డ్స్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మేనేజర్లు అజీజ్, రాజేంద్రప్రసాద్, ఫిరోజ్, నాయకులు పాల్గొన్నారు.

వినతులు- అభినందనలు

రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖను పలు సంఘాల నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సమస్యలను తెలుపుతూ వినతిపత్రాలు అందజేశారు.

హసన్‌పర్తి : వరంగల్ నగరంలో వృద్ధులకు డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గోపాలపురం, ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు మంత్రిని సురేఖను కోరారు.

ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని వినతి

ఖిలా వరంగల్ : ఏపీలో ఇచ్చినట్లే 398 స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని స్పెషల్ టీచర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దూరి పెద్దన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కోరారు. మంత్రిని కలిసిన వారిలో మురళీకృష్ణ, కాసు విశ్వేధర్‌రావు, సుజాత, జ్యోతి, బెలిగిని కోటయ్య, యం ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రాజేందర్ ఉన్నారు

అండర్ రైల్వేగేట్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి

వరంగల్ : అండర్ రైల్వేగేట్ ప్రాంతవాసులకి బస్ సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మంత్రి కొండా సురేఖను కోరారు.

ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

వరంగల్ : ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కారించాలని మంత్రి కొండా సురేఖకు వరంగల్‌జోన్ వడుప్సా ప్రతినిధులు కోరారు. వడుప్సా వరంగల్‌జోన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య, కార్యదర్శి జన్ను విలియమ్స్, రంగు మాధవి, సురేందర్, ఖలీల్, లియఖత్‌అలీ, అశోక్, ఇనాయత్, రాజేందర్, వెంకటేశ్వర్‌రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, యస్‌డి.సమీర్‌లు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం నాయకులు..

హన్మకొండ అర్బన్ : రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బత్తుల రమేష్‌బాబు ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కోశాధికారి తోట సమ్మయ్య, నాయకులు పోతరాజు రమేష్, మహేష్, విజయ్‌పాల్, సామల మల్లయ్య, రాఘవులు, వెంకటయ్య, గౌరీ శంకర్, రాంచందర్, రాజేందర్‌రెడ్డి, రామరాజు, రాజసాంబయ్య పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి నిధులు కేటాయించాలి

ఖిలా వరంగల్ : బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించాలని గోర్ మాటి మాళవో వెల్ఫేర్ సొసైటీ రంగశాయిపేట గౌరవ అధ్యక్షుడు గుగులోత్ రామునాయక్ కోరారు. ఈమేరకు మంత్రి సురేఖను కలిసి వారు వినతి పత్రం అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రతినిధులు



హన్మకొండ / ఎంజీఎం : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ సభ్యులు మంగళవారం హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ అన్వర్,కార్యదర్శిడాక్టర్ బింగి శ్రీనివాస్, కోశాధికారి శ్రావణ్, ప్రెసిడెంట్ నాగార్జున్‌రెడ్డి, ప్రతినిధులు వెంకటస్వామి, అజిత్ మహ్మద్, నరేష్‌కుమార్, గోదారెడ్డితో పాటు పలువురు పుష్ప గుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు.

ఎమ్మెల్యేను కలిసిన టీఎస్-మేసా

న్యూశాయంపేట : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మంగళవారం టీఎస్-మేసా, ఎమ్మార్పీఎఫ్ వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రతినిధులు హనుమకొండ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీ ఎంప్లాయిస్ సమస్యలపై వారు వినతిపత్రం అందజేశారు.

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సంక్షేమానికి కృషి

హన్మకొండ : విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సంక్షేమానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని సర్క్యూట్ హౌస్‌లో కాకతీయ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ట్రస్టు బోర్డు సభ్యులు ఆయనను కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. స్పందించిన రాజేందర్‌రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ట్రస్టు బోర్డు సభ్యులు నాయినికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన చాంబర్ ప్రతినిధులు

వరంగల్ : వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మంగళవారం రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కే.ఆర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ మాజీ అధ్యక్షుడు పెంటయ్య, మాజీ ఉపాధ్యక్షుడు గోపాల్‌రావు, మాజీ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు ఎం.చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి వేదప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్, కైలాస హరినాథ్, యస్.రాజేశ్వరరావు, జి.శ్రీనివాస్, వెల్డి చక్రధర్, కె.సంపత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన టీఎన్జీఓస్ నాయకులు

హన్మకొండ అర్బన్ : రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని టీఎన్జీఓస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం కలిసి సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులు క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వారి ఆలోచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, రాము నాయక్, నాయకులు రాజ్యలక్ష్మి, సింధు రాణి, సరస్వతి, కళ్యాణి, శిరీష, సలీం, రాజమౌళి, రాజీవ్, అశోక్, సుష్మ, మమత పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం

హసన్‌పర్తి : క్రీడల్లో గెలుపోటములు సహజమని ఐపీఎస్ చైర్మన్ మొర్రి కుమార్ అన్నారు. పెంబర్తి క్రాస్‌లోని పాఠశాలల వార్షికోత్సవ క్రీడలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని గెలుపుకోసం ప్రయత్నించాలని సూచించారు. రాజు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలో సీఐటీయూ జాతీయ మహాసభలు

హన్మకొండ : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జాతీయ మహాసభలను హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కోశాధికారి టి.ఉప్పలయ్య తెలిపారు. 2024 జనవరి 31, ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో బాలవికాసలో ఈ సభలు నిర్వహిస్తామని ఒక ప్రకటనలో వివరించారు.

నేడు శివపార్వతుల ఉత్తర ద్వార దర్శనం

ఖిలా వరంగల్ : శివముక్కోటి సందర్భంగా బుధవారం వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉదయం 5గంటలకే ఉత్తర ద్వారం నుంచి శివపార్వతుల దర్శనానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు మంచాల కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి శివపార్వతులను దర్శించుకుని ముక్తిని పొందాలని ఆయన కోరారు.